క్లుప్తంగా

నేడు వక్ఫ్ ఆస్తుల స్వాధీనం

మిర్యాలగూడ : మిర్యాలగూడలోని వక్ఫ్‌బోర్డు ఆస్తులను శనివారం ఆ బోర్డు అధికారులు స్వాధీనం చేసుకోనున్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను శుక్రవారం వక్ఫ్‌బోర్డు జారీ చేసింది. మిర్యాలగూడలోని కుండల బజారులోగల ఆశర్‌ఖానా కాంప్లెక్స్, ఇస్లాంపురంలోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం కాంప్లెక్స్‌ల నిర్వహణ అద్దె బకాయిల్లో అవకతవకలు గుర్తించిన అధికారులు ఇటీవల విచారణ చేశారు. అవినీతి జరిగినట్లు నిర్ధారించిన అధికారులు ఆస్తులను స్వాధీనం చేసుకుంటున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. ఈ మేరకు సదరు ఆస్తులను అధికారికంగా స్వాధీనంలోకి తీసుకోనున్నారు. అవినీతికి పాల్పడిన కమిటీ సభ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది.

పోస్టాఫీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

డిండి : పోస్టాఫీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ సబ్ డివిజన్ తపాల శాఖా అధికారి ఏ.మదన్‌మోహన్ ప్రజలకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని చెర్కుపల్లి తపాలా కార్యాలయ ఆవరణలో నిర్వహించిన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా తపాలాశాఖ పలు పథకాలపై ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో తపాలా శాఖ అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధామణి,ఎంపీటీసీ పుల్లమ్మ,సత్యనారాయణ,చాంద్‌పాషా పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

పెద్దఅడిశర్లపల్లి : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని జిల్లా పరిషత్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్, పెద్దఅడిశర్లపల్లి, జెడ్పీటీసీ అలుగుబెల్లి శోభారాణిఏవిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వద్దిపట్ల జెడ్పీహెచ్ఎస్‌లో రూ 5.80లక్షలతో స్టేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ఏవీరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మంగీ సీలారాం, స్థానిక సర్పంచ్ ధనలక్ష్మిఅంజనేయులు, ఎల్లయ్యయాదవ్, బోడ్యానాయక్, పల్లె సత్యనారాయణ, ధర్మారెడ్డి, పాల్గొన్నారు.

'మిర్యాలగూడ' సీటు గిరిజనులకు కేటాయించాలి

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం గిరిజన ఓట్లు అధికంగా ఉన్నందున ఈ సీటును గిరిజనులకు కేటాయించాలని తెలంగాణ ట్రైబల్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు నేనావత్ సిపాయినాయక్, ఆలిండియా ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా ఇన్‌చార్జ్ ఆడావత్ నాగునాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్ఎస్‌పి అతిథి గృహంలో నిర్వహించిన గిరిజన సంఘం సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో కల్లెపల్లి సర్పంచ్ మాలోతు జనార్దన్ నాయక్, మాజీ సర్పంచ్ లింగానాయక్, మాజీ ఎంపీటీసీ నేహ్రూనాయక్, బాలునాయక్, వడిత్య కృష్ణానాయక్, కృష్ణ, శ్యాం, సూర్య ఉన్నారు.

జిల్లా రైతుబంధు సమితి సభ్యుడిగా శ్రీనివాస్ రెడ్డి

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన అనుముల శ్రీనివాస్ రెడ్డి జిల్లా రైతుబంధు సమితి సభ్యుడిగా ఎన్నికయ్యారు. శుక్రవారం హాలియాలోని తన నివాసంలో సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ మర్యాదపూర్వకంగా శ్రీనివాస్‌రెడ్డి కలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే భగత్ శ్రీనివాస్‌రెడ్డిని శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా వేణుగోపాల్‌రెడ్డి



మాడుగులపల్లి : కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడిగా తోపుచర్ల గ్రామానికి చెందిన గడ్డం వేణుగోపాల్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు (డీసీసీ) శంకర్‌నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. వేణుగోపాల్‌రెడ్డికి 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉంది. 2016 నుంచి 2021 వరకు మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆయన పనిచేశారు. పంచాయతీ ఎన్నికల్లో మండలంలో పలువురు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. విశాఖ పరిశ్రమ ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లోనూ ఐఎన్‌టీయూసీ గెలుపునకు శ్రమించారు. వేణుగోపాల్‌రెడ్డి నియామకంపై పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే

తిరుమలగిరి(నాగార్జునసాగర్): రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంకణాల నివేదితారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నాగార్జునపేటతండాలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఆమె గడపగడపకు ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాండునాయక్, నాయకులు శంకర్ నాయక్, శివ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే నోముల భగత్

నిడమనూరు : ప్రజా సంక్షేమమే కేసీఆర్ ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే నోముల భగత్ శుక్రవారం అన్నారు. మండలంలోని ఊట్కూర్‌లో రూ.22లక్షల వ్యయంతో నిర్మించిన రైతువేదిక ప్రారంభోత్సవం, ఊట్కూర్ సమీపంలో రూ.3.75కోట్లతో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు, రూ.4.35 కోట్లతో చేపట్టే నిడమనూరు –చింతగూడెం రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ప్రజలు సైతం కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీ బొల్లం జయమ్మ, జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి, మార్కెట్ చైర్మన్లు మర్ల చంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ చేకూరి హన్మంతరావు, తాటి సత్యపాల్, బొల్లం రవి, పోలే డేవిడ్, మేరెడ్డి వెంకటరమణ, సర్పంచ్ నర్సింగ్ విజయ్‌కుమార్, కొండా అంజమ్మ, జానయ్య, రామలింగం, సత్యనారాయణరెడ్డి, డైరెక్టర్ లచ్చయ్య, దాసు, రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదల కోసమేనని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం మండలంలోని దుగ్గెపల్లి గ్రామం నుంచి జీ అన్నారం వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులు, రాంజేద్రనగర్‌లో నూతన గ్రామ పంచాయతీ భవనం, బొర్రాయిపాలెంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడారు. మండలంలో ప్రతి పల్లె అభివృద్ధి జరిగే విధంగా ప్రభుత్వ సహకారంతో అధికారులను సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ పెద్దులు, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, త్రిపురారం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ధనావత్ జయరాం నాయక్, చిలక వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షుడు బహునూతల నరేందర్, మాధా ధన లక్ష్మీ, అనుముల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు జానయ్య, రామ చంద్రయ్య, కృష్ణ, వెంకటాచారి, ఎంపీటీసీ రమాదేవి, మార్కెట్ డైరెక్టర్ నాగరాజు, వనజ తదితరులు పాల్గొన్నారు.



నిడమనూరు : చింతగూడెం రోడ్డు నిర్మాణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే



త్రిపురారం : దుగ్గెపల్లిలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యం

మాడుగులపల్లి : నాగార్జున సాగర్ నియోజకవర్గంలో ప్రధాన, అంతర్గత రహదారుల నిర్మాణానికి ఎనలేని ప్రాధాన్యతనిచ్చి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మండలంలోని కన్నెకల్లు –కేశవాపురం, గోపాలపురం– బోడోనిబావి, ధర్మపురం–ముషంపల్లి గ్రామాల మధ్య రూ. 3 కోట్ల 51 లక్షలతో చేపట్టనున్న బీటీరోడ్ల నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ పెద్దులు, ఎంపీపీ శ్రీవిద్యరాజు, నిడమనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మాజీ చైర్మన్ పిచ్చిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖాసీం, పిచ్చిరెడ్డి, సర్పంచులు యాదగిరిరెడ్డి, అయోధ్య, పద్మ, ఎంపీటీసీ దశరథ, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, పీఆర్‌ఈ ఏఈ నరేష్, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : రాష్ట్రంలోని పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం వేములపల్లి మండల కేంద్రం నుంచి సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేములపల్లి గ్రామానికి ఇప్పటివరకు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు గాను రూ.52,14,15,542 మంజూరు చేసినట్లు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషిచేయాల న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, ధర్మపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్ రెడ్డి, శంకర్, మట్టయ్య, కిరణ్, గిరి, షేక్ జావిద్, లక్ష్మయ్య, మునీశ్వర్, సైదులు, దైద జాన్సన్, రవి, కిశోర్, పాల్, దుర్గారెడ్డి పాల్గొన్నారు.



బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కృషి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ మండల పరిధిలోని కొండభీమనపల్లి చెరువులో ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత చేప పిల్లలను ఆయన చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వృత్తులను ఆదుకునేందుకు గాను ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. సంక్షేమంలో దేశంలో నంబర్ వన్‌గా తెలంగాణ నిలుస్తుందన్నారు. అనంతరం మండల పరిధిలోని కట్టకొమ్ముతండా గ్రామపంచాయితీ పరిధిలోని రవీంద్రనాయక్ నగర్‌లో రూ.19.20లక్షలతో నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివయ్య,మారుపాకల సురేష్‌గౌడ్,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, టీవీఎన్‌రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, నర్సింహ్మ, డీఈ నగేష్, ఎంపీడీఓ శర్మ ఉన్నారు.

లయన్స్ కంటి ఆస్పత్రికి రూ.లక్ష విరాళం

మిర్యాలగూడ : పట్టణంలోని లయన్స్ కంటి ఆస్పత్రికి జీఎస్టీ కో ఆర్డినేటర్ పాస్ట్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ గోలి అమరేందర్‌రెడ్డి శుక్రవారం రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. కంటి ఆస్పత్రి కార్యదర్శి ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అమరేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కంటి ఆస్పత్రికి అవసరమైన స్థలాన్ని విరాళంగా అందించిన దాత టీకేవీ రంగాచార్యులు, రంగనాయకమ్మలను ఆయన అభినందించారు. తన శక్తి మేరా లయన్స్ క్లబ్‌కు నిధులు అందించేందుకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ మిర్యాలగూడ అధ్యక్షుడు కర్నాటి రమేష్ రూ.లక్ష, ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు రూ.3లక్షలు ఆస్పత్రి అభివృద్ధికి విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు ఎం.రామానుజాచార్యులు, బండారు రామలింగం, ఎనగండ్ల లింగయ్య, పాశం రవీంద్రారెడ్డి, విజయ్‌కుమార్, డాక్టర్ జె.రాజు, అనంతరెడ్డి పాల్గొన్నారు.



ఆసుపత్రిలో మాట్లాడుతున్న గోలి అమరేందర్‌రెడ్డి

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ టౌన్ : అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్‌అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ(సీఐటీయూ,ఏఐటీయూసీ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శుక్రవారం 18వ రోజుకు రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లు గౌతమ్‌రెడ్డి, తిరుపతి రామ్మూర్తి, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొందు పార్వతిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.

కొండమల్లేపల్లి : అంగన్‌వాడిల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి మాటాడారు. ఇదిలా ఉంటే మంత్రి పర్యటన నేపథ్యంలో పలువురు అంగన్‌వాడిలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారని, అక్రమ అరెస్టులు సరికావని ఆయన పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు సుమతమ్మ, నూనె రామస్వామి, వెంకటేశ్వర్లు, రాధిక, కోట్ల శోభ, మమత, జ్యోతి, పరిపూర్ణ, నిర్మల, సుజాత, వెంకటమ్మ, కవిత, భాగ్య, నీలా బాయి, సులోచన, సుశీల, అనిత, పద్మ, అరుంధతి, రేణుక, మేరి, అనురాధ తదితరులున్నారు.

పెద్దవూర : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. అలాగే మండల మీదుగా వెళ్తున్న రాష్ట్ర శిశు సంక్షేమ, గిరిజన శాఖ మంతిర సత్యవతిరాథోడ్‌కు వినతిపత్రం అందించాలని అంగన్‌వాడీ ఉద్యోగులు నిర్ణయించుకోగా స్థానిక ఎస్‌ఐ ఆజ్మీరా రమేశ్ కల్పించుకుని మంత్రిని కల్పిస్తామని చెప్పి పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. కానీ మంత్రి కాన్వాయ్ వెళ్లేదాకా వారిని స్టేషన్‌లో ఉంచి ఇరవై మంది పోలీస్‌లను కాపలా పెట్టి ఒక్కరిని కూడా బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహించిన అంగన్‌వాడీలు పోలీస్ స్టేషన్ ఎదుట దర్నా చేపట్టారు. తామేమన్న తీవ్రవాదులమా? శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసే హక్కు తమకు లేదా అని ప్రశ్నించారు. తమ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర మంత్రికి విన్నవించుకుందామని అనుకుంటే పోలీసులు వమ్ము చేశారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మణెమ్మ, వసుందర తదితరులు పాల్గొన్నారు.



పెద్దవూర : పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

ఎరువులు సక్రమంగా అందజేయాలి

- కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

కొండమల్లేపల్లి : యాసంగి సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులను సరఫరా చేయాలని కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ ఫర్టిలైజర్ దుకాణదారులకు సూచించారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని లక్ష్మి వెంకటేశ్వర ఫర్టిలైజర్, సీడ్స్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూరియా, కాంప్లెక్స్ ఎరువుల నిల్వలు, అమ్మకాలు, ఈ–పాస్ యంత్రంలో నమోదైన వివరాలు, దుకాణం, గోదాములో స్టాక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన యూరియా, కాంప్లెక్స్, పొటాష్ ఎంత రేటుకు అమ్ముతున్నారని అడిగి తెలుసుకున్నారు. అమ్మకాలు జరిపిన వెంటనే ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. అనంతరం రైతు సేవా సహకార కేంద్రం తనిఖీ చేసి ఎరువుల స్టాక్ వివరాలను పరిశీలించారు. కలెక్టర్ వెంట సీఈఓ తిరుపతిరెడ్డి, ఫర్టిలైజర్ దుకాణదారులు తదితరులు పాల్గొన్నారు.



ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

మహిళలు ఆర్థికంగా బలపడాలి



స్టీల్ బ్యాంకును ప్రారంభిస్తున్న చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ టౌన్ : మహిళలు ఉపాధి పొందడంతో పాటు ఆర్థికంగా బలపడాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని షాబునగర్‌లోని పాత వ్యవసాయ మార్కెట్, ఇందిరమ్మ కాలనీలోని మైసమ్మ గుడి ఎదురుగుగా పురపాలక సంఘం మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బర్తన్ స్టీల్ బ్యాంకులను ప్రారంభించి మాట్లాడారు. పొదుపు సంఘాల మహిళలు స్టీల్ బ్యాంకుల ద్వారా వివిధ పంక్షన్లకు ప్లేట్లు, గ్లాసులు అద్దెకు ఇచ్చి ఆర్థికంగా బలపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మెప్మా పీడీ కరుణాకర్, మెప్మా డీఎంసీ శివాజీ, టీఎంసీ పొతేపాక బక్కయ్య, కౌన్సిలర్లు సాధినేని శ్రవంతిశ్రీనివాస్‌రావు, ఉదయ్ భాస్కర్, నాయకులు అమృతం సత్యం, తెడ్ల జవహర్‌బాబు, మెప్మా సీఈఓలు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఆర్‌టీలుగా నియమించాలి

దేవరకొండ : ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను కాంట్రాక్ట్ రెసిడెంట్ టీచర్స్(సీఆర్‌టీ)లుగా నియమించి ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌కు అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు వినతిపత్రం అందించారు. శుక్రవారం దేవరకొండకు వచ్చిన మంత్రికి వారు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా మైదాన ప్రాంతాలలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఎనిమిది ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో గిరిజన విద్యార్థులకు బోధిస్తూ పదో తరగతిలోనూ నూరుశాతం ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో జీవో 1327 ద్వారా ఔట్‌సోర్సింగ్ విధానంలో థర్డ్ పార్టీతో నియమించాలని ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. సీఆర్‌టీలుగా నియమించి, జీవో 60ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అక్టోబర్ మూడో తేదీనుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, నర్సింగ్, మున్నా, షబ్బీర్, కృష్ణ, శ్రీను, సైదులు, కవిత పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

తిరుమలగిరి(నాగార్జునసాగర్): బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ, జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థినులకు పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తృణధాన్యాలు, చిరుధాన్యాలు, పౌష్టికాహారంపై అవగాహన సదస్సును నిర్వహించి మాట్లాడారు. బాల్యవివాహాల వలన కలిగే నష్టాలు, చట్టరీత్యా తీసుకునే శిక్షలపై అవగాహన కల్పించారు.

ఆడ పిల్లల సంరక్షణ అందరి బాధ్యత

మాడుగులపల్లి : ఆడ పిల్లల సంరక్షణ అందరి బాధ్యత అని ఎంపీపీ పోకల శ్రీవిద్యారాజు అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ×బేటీ బచావో– బేటీ పడావో¤ కార్యక్రమంపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జమీరొద్దీన్, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, ఆర్‌ఐ అక్తర్ అలీ, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం వెంకటమ్మ, సూపర్‌వైజర్లు రజిని ఉన్నారు.

మండలవాసులకు ఉత్తమ రైతు అవార్డులు

పెద్దవూర : సేంద్రీయ పద్ధతిలో సాగు చేసి అధిక దిగుబడులు సాధించిన మండలంలోని కోమటికుంటతండాకు చెందిన యువరైతు రమావత్ మునిలాల్, ఊట్లపల్లి గ్రామానికి చెందిన ఎస్.ప్రతాప్‌రెడ్డిలకు ఉత్తమ రైతు అవార్డులు వరించాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పులివెందులలో ఆచార్య ఎన్‌జీ రంగా అగ్రికల్చరల్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గురువారం వీరికి ఉత్తమ రైతు అవార్డులు అందించింది. సీఎస్ఎఫ్‌టీ పులివెందుల అసోసియేట్ డీన్ ఎం.సర్ధార్‌బేగ్ ఈ అవార్డులు అందించారు.

బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

హాలియా : అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ముదిగొండ వెంకటేశ్వర్లును బహుజన సమాజ్ పార్టీ నాగార్జున సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమిస్తూ జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్, ఊదరి సైదులు శుక్రవారం నియామకపత్రం అందజేశారు.

పెద్దవూర: బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని రామన్నగూడెం తండాకు చెందిన రమావత్ రమేష్‌రాథోడ్, నియోజకవర్గ సహాయ కార్యదర్శిగా మండలంలోని పర్వేదుల గ్రామానికి చెందిన కుక్కమూడి ముత్యాలును నియమించారు.

రూ.2.55లక్షలకు లడ్డూ వేలం

చింతపల్లి : చింతపల్లి మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు వద్ద వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూ వేలంపాటలో చింతపల్లి గ్రామానికి చెందిన వంగాల రమేశ్ రూ.2.55లక్షలకు పెద్ద లడ్డూను దక్కించుకున్నారు.

కొనసాగుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

దేవరకొండ : దేవరకొండ మండల పరిధిలోని మధ్యాహ్న భోజన కార్మికులు చెవిలో పువ్వులతో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను వెంటనే మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. వంటకార్మికుల అక్రమ తొలగింపులను ఆపి కనీస వేతనాలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జూలూరి వెంకట్రాములు, జంగమ్మ, అలమోని మల్లయ్య, ధనలక్ష్మి, ఝాన్సీ తదితరులున్నారు.

మాడుగులపల్లి : తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ జమీరొద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనంగా రూ. 18 వేలు చెల్లించి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు ఇండ్ల రేణుక, ఎల్లమ్మ, నీలమ్మ, సావిత్రి, సైదమ్మ, సైదులు పాల్గొన్నారు.

చింతపల్లి : ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం పదో రోజుకు మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, రాములమ్మ, సాలమ్మ, వెంకటమ్మ, రజిత, మంజుల, గీత, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లి : సమ్మె నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

ఐదో రోజుకు ఆశా కార్యకర్తల సమ్మె

మిర్యాలగూడ అర్బన్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశ వర్కర్లు చేస్తున్న సమ్మె శుక్రవారం ఐదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. వీరి సమ్మెకు సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లు గౌతంరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రామ్మూర్తి, బంటు వెంకటేశ్వర్లు, లింగానాయక్, ఆశా వర్కర పాల్గొన్నారు.

ఆశాల ముందస్తు అరెస్ట్

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలో మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన సందర్భంగా శుక్రవారం తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న ఆశాలను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ భైరం దయానంద్, ఆశా వర్కర్స్ జిల్లా నాయకులు డీ మహేశ్వరిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశాలు జయమ్మ, ఇందిరా, పద్మ, కవిత, రమణమ్మ పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా శంకుస్థాన చేసేందుకు వస్తున్న రాష్ట్ర గిరిజన, స్త్రీశిశు సంక్షేమ శాఖ మ ంత్రి సత్యవతి రాథోడ్ సందర్భంగా సమ్మెలో ఉన్న ఆశా వర్కర్లను శుక్రవారం ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్ట్ వారిలో కళావతి, చంద్రకళ, భవాని, జానకమ్మ, పద్మ, సంధ్య, నాగమణి, నాగలక్ష్మి, స్వాతి, జయమ్మ, రోజా ఉన్నారు.

పెద్దవూర : ఆశావర్కర్లకు రూ.18వేల వేతనం ఇవ్వాలని ప్రజా నాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక పీహెచ్‌సీ ఎదుట చేపట్టిన ఆశావర్కర్ల నిరవదిక సమ్మెలో భాగంగా శుక్రవారం తహసీల్దార్ సరోజకు వినతిపత్రం అందజేశారు.



దామరచర్లలో సమ్మె చేస్తున్న ఆశాలు, నాయకులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

నాగార్జునసాగర్ : నెట్‌బాల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో డీఏవీ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. బాలికల విభాగంలో పదో తరగతి విద్యార్థులు వి.స్పందన, ఎస్.లిఖితలు ఎంపికయ్యారు. బాలుర విభాగంలో జి.అఖిల్ కిరణ్(10వ తరగతి) ఏ.సాయిచరణ్(9వ తరగతి)లు ఎంపికయ్యారు. ఈ నెల 30వ తేదినుండి అక్టోబర్ 2వ తేదీ వరకు సికింద్రబాద్ బొల్లారంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనున్నారు. ఎంపికైన విద్యార్థులను ఆపాఠశాల హెడ్ మాస్టర్‌తో పాటు జెన్‌కో ఎస్‌ఈ మంగేశ్‌కుమార్, ఎస్‌ఈ రఘురాం, సివిల్ ఎస్‌ఈ రామకృష్ణారెడ్డిలు, తల్లిదండ్రులు అభినందిచారు.

అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

హాలియా : ఈనెల 29 నుంచి అక్టోబర్ 2వరకు కరీంనగర్‌లో నిర్వహించనున్న 9వ తెలంగాణ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌కు ఆకాంక్ష స్కూల్ విద్యార్థి కె నిఖిల్‌కుమార్ ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్స్‌పాల్ మోదాల రవీందర్ తెలిపారు. సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్‌కు విద్యార్థి నిఖిల్‌కుమార్ ఎంపిక కావడంపై పాఠశాల కరస్పాండెంట్ మేడిపల్లి మోహన్‌రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, వ్యయామ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

జాతీయ స్థాయి పోటీలో విద్యార్థుల ప్రతిభ

మిర్యాలగూడ టౌన్ : హైదరాబాద్‌లోని యూసూఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఈనెల 24న నిర్వహించే 21వ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మిర్యాలగూడ పట్టణంలోని నవజ్యోతి హైస్కూల్ సుమన్ షాటోఖాన్ ఆకాడమికి చెందిన విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిలో ప్రతిభాను కనబరిచినట్లు కరాటే మాస్టర్ భానావత్ రామకృష్ణనాయక్ తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కటాస్ విభాగంలో ప్రథమ స్థానంలో దేవన్స్, జాన్ వెస్లీ, సిద్ధార్థ, ప్రజ్వల్ గోల్డ్‌మెడల్‌ను సాధించగా, ఫైటర్ విభాగంలో అభిరాజ్, వైష్ణవి, దాస్, దేవా, జాన్‌వెస్లీ, ప్రజ్వల్‌లు సిల్వర్, బ్రౌన్ మెడల్స్‌లను సాధించారు.

నిరంతర విద్యుత్ ఇవ్వాలని రైతుల ధర్నా

మిర్యాలగూడ అర్బన్ : వ్యవసాయానికి నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ శుక్రవారం ట్రాన్స్‌కో డీఈ కార్యాలయం ఎదుట మండలంలోని రాయినిపాలెం గ్రామ రైతులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ నిరంతరం విద్యుత్ ఇవ్వక పోవడంతో పంటలు ఎండి పోయే స్థితిలో ఉన్నాయని, ఇచ్చిన కొద్ది సమయం లో ఓల్టేజీ వస్తుండటంతో మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరి పొలాలు పొట్ట దశలో ఉన్నాయని ఈ సమయంలో నీరు లేకపోతే తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి నిరంతరాయంగా త్రీఫేస్ కరెంట్ ఇవ్వాలని కోరారు. వీరి ధర్నాకు కాంగ్రెస్ నాయకులు కాకునూరి బసవయ్యగౌడ్ మద్దతు తెలిపారు. అనంతరం డీఈ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు. అలగే తెలంగాణ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు ఆ సంఘం నాయకులు కూడా డీఈకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలగాని వెంకటేష్‌గౌడ్, రాగిరెడ్డి మోహన్‌రెడ్డి, గోవిందరెడ్డి, మంగారెడ్డి, అరవిందరెడ్డి, రమేష్, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అరవిందరెడ్డి లింగానాయక్, రైతులు మట్టయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ట్రాన్స్‌కో డీఈ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రాయినిపాలెం రైతులు

మంత్రి సత్యవతి రాథోడ్‌కు సన్మానం

త్రిపురారం : వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా దేవరకొండ నియోజకవర్గం నుంచి మిర్యాలగూడకు వెళ్తున్న మంత్రి సత్యవతి రాథోడ్ శుక్రవారం త్రిపురారంలో కాసేను ఆగారు. దీంతో గిరిజన సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్‌కు స్వాగతం పలికారు. అనంతరం మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



మంత్రిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు